11-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - మీరు అందరికీ జీవన్ముక్తి యొక్క మంత్రాన్ని ఇచ్చే సద్గురువుకు పిల్లలైన గురువులు, మీరు ఈశ్వరుని గురించి ఎప్పుడూ అసత్యాన్ని చెప్పలేరు"

**ప్రశ్న:-** క్షణంలో జీవన్ముక్తిని పొందేందుకు విధి మరియు దాని గాయనము ఏమిటి?

**జవాబు:-** క్షణంలో జీవన్ముక్తిని పొందేందుకు ప్రవృత్తిలో ఉంటూ కమలపుష్ప సమానంగా పవిత్రంగా అవ్వండి. కేవలం ఈ అంతిమ జన్మలో పవిత్రత యొక్క ప్రతిజ్ఞను చేసినట్లయితే జీవన్ముక్తి లభిస్తుంది. ఈ విషయంలోనే జనక మహారాజు ఉదాహరణ మహిమ చేయబడింది, వారు గృహస్థ వ్యవహారంలో ఉంటూ ఒక్క క్షణంలో ప్రతిజ్ఞ ఆధారంగా జీవన్ముక్తిని పొందారు.

**పాట:- ఈ సమయము వెళ్ళిపోతోంది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రి ఏదైతే వినిపిస్తారో దానిని ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయకూడదు. జ్ఞానము యొక్క నషాలో ఉంటూ అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేయాలి.
2. అందరికీ క్షణంలో ముక్తి-జీవన్ముక్తుల అధికారాన్ని ఇచ్చేందుకు ఈ మహామంత్రాన్నే వినిపించాలి - "దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను త్యజించి తండ్రిని స్మృతి చేయండి."

## వరదానము:- క్లియర్ బుద్ధి ద్వారా ప్రతి విషయాన్ని పరిశీలించి యథార్థ నిర్ణయము తీసుకునే సఫలతా మూర్త భవ

బుద్ధి ఎంతగా క్లియర్‌గా ఉంటుందో, అంతగా పరిశీలనా శక్తి ప్రాప్తిస్తుంది. ఎక్కువ విషయాలను ఆలోచించేందుకు బదులుగా ఒక్క తండ్రి స్మృతిలో ఉండండి, తండ్రితో క్లియర్‌గా ఉన్నట్లయితే ప్రతి విషయాన్ని సహజముగానే పరిశీలించి యథార్థ నిర్ణయాన్ని తీసుకోగలుగుతారు. ఏ సమయంలో ఎటువంటి పరిస్థితియో, సంబంధ సంపర్కములోని వారి మూడ్ ఎలా ఉంటుందో, ఆ సమయంలో అదే విధముగా నడుచుకోవడము, దానిని పరిశీలించి నిర్ణయము తీసుకోవడము, ఇది కూడా చాలా పెద్ద శక్తి, అది సఫలతా మూర్తులుగా తయారుచేస్తుంది.

## స్లోగన్:- ఎవరైతే ఈ జగత్తు నుండి అంధకారాన్ని తొలగించేవారిగా ఉంటారో, ఇంకా అంధకారములోకి వచ్చేవారిగా ఉండరో, వారే జ్ఞాన సూర్యుడైన తండ్రితో పాటు లక్కీ సితారలు.

12-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - జ్ఞాన-యోగాలతో పాటుగా మీ నడవడిక కూడా చాలా బాగుండాలి, లోపల ఏ భూతమూ ఉండకూడదు ఎందుకంటే మీరు భూతాలను తొలగించేవారు"

**ప్రశ్న:-** సుపుత్రులైన పిల్లలకు ఏ నషా స్థిరంగా ఉండగలదు?

**జవాబు:-** బాబా ద్వారా మేము డబుల్ కిరీటధారులుగా, విశ్వాధిపతులుగా అయ్యే వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఈ నషా సుపుత్రులైన పిల్లలకే స్థిరంగా ఉండగలదు. కానీ కామ-క్రోధాల భూతాలు లోపల ఉన్నట్లయితే ఈ నషా ఉండదు. ఇటువంటి పిల్లలు ఇక తండ్రిపై గౌరవాన్ని కూడా ఉంచలేరు, అందుకే మొదట భూతాలను పారద్రోలాలి. తమ అవస్థను దృఢంగా చేసుకోవాలి.

**పాట:- నా మనస్సు అనే ద్వారం వద్దకు ఎవరు వచ్చారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. లోపల-బయట స్వచ్ఛముగా ఉండాలి. సత్యమైన హృదయముతో తండ్రికి తమ సమాచారాన్ని ఇవ్వాలి. ఏదీ దాచిపెట్టకూడదు.
2. ఇప్పుడిక తిరిగి వెళ్ళాలి, అందుకే అశరీరిగా అయ్యే అభ్యాసము చేయాలి, మౌనముగా ఉండాలి.

## వరదానము:- నాది అన్న దానిని నీదిలోకి పరివర్తన చేసి ఎగిరే కళను అనుభవం చేసే డబుల్ లైట్ భవ

ఈ వినాశీ తనువు మరియు ధనము, పురాతనమైన మనస్సు నావి కావు, వాటిని తండ్రికి ఇచ్చేసాను. మొదటి సంకల్పమే - సర్వస్వము మీదే... అని చేసారు. ఇందులో తండ్రికి లాభమేమీ లేదు, మీకే లాభముంది ఎందుకంటే నాది అని అనడం వలన చిక్కుకుపోతారు మరియు నీది అని అనడం వలన అతీతముగా అవుతారు. నాది అని అనడం వలన భారం కలవారిగా అవుతారు మరియు నీది అని అనడం వలన డబుల్ లైట్‌గా, ట్రస్టీలుగా అవుతారు. ఎప్పటివరకైతే ఎవరైనా తేలికగా అవ్వరో, అప్పటివరకు ఉన్నతమైన స్థితికి చేరుకోలేరు. తేలికగా ఉండేవారే ఎగిరే కళ ద్వారా ఆనందాన్ని అనుభూతి చేస్తారు. తేలికగా ఉండడములోనే సంతోషము ఉంది.

## స్లోగన్:- ఎవరిపైనైతే ఏ వ్యక్తి లేక పకృతి తమ ప్రభావాన్ని చూపించలేవో, వారే శక్తిశాలి ఆత్మ.

13-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీ ఆత్మిక యోగము సదా పవిత్రంగా అవ్వడం కోసము ఎందుకంటే మీరు పవిత్రతా సాగరునితో యోగాన్ని జోడిస్తారు, పవిత్ర ప్రపంచాన్ని స్థాపన చేస్తారు"

**ప్రశ్న:-** నిశ్చయబుద్ధి కల పిల్లలకు మొట్టమొదట ఏ నిశ్చయము దృఢంగా ఉండాలి? ఆ నిశ్చయానికి గుర్తు ఏమిటి?

**జవాబు:-** మేము ఒక్క తండ్రి పిల్లలము, తండ్రి నుండి మాకు దైవీ స్వరాజ్యం లభిస్తుంది అని మొట్టమొదట దృఢమైన నిశ్చయం ఉండాలి. నిశ్చయం ఏర్పడినట్లయితే వెంటనే ఏమని బుద్ధిలోకి వస్తుందంటే - మేము ఏ భక్తినైతే చేసామో, అది ఇప్పుడు పూర్తయింది, ఇప్పుడు స్వయంగా భగవంతుడు మాకు లభించారు అని. నిశ్చయబుద్ధి కల పిల్లలే వారసులుగా అవుతారు.

**పాట:- ఓ దూరదేశపు బాటసారి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఏ రకమైన సాకులు చెప్పకుండా తండ్రి శ్రీమతంపై నడుస్తూ ఉండాలి. సేవకు ఋజువును ఇవ్వాలి.
2. మనం ఈశ్వరీయ సంతానము, మనది ఉన్నతోన్నతమైన వంశము, ఇది మర్చిపోకూడదు. నిశ్చయబుద్ధి కలవారిగా అవ్వాలి మరియు తయారుచేయాలి.

## వరదానము:- శ్రేష్ఠ స్వమానమనే సీటుపై కూర్చుని అందరికీ గౌరవాన్ని ఇచ్చే సర్వుల మాననీయ భవ

సదా మీ శ్రేష్ఠ స్వమానములో స్థితులై, నిర్మానులుగా అయ్యి అందరికీ గౌరవాన్ని ఇస్తూ ఉన్నట్లయితే, ఈ ఇవ్వడమే తీసుకోవడము అవుతుంది. గౌరవాన్ని ఇవ్వడము అనగా ఆ ఆత్మను ఉల్లాస-ఉత్సాహాలలోకి తీసుకువచ్చి ముందుకు పంపించడము. సదా స్వమానంలో ఉన్నట్లయితే సర్వ ప్రాప్తులు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. స్వమానం కారణంగా విశ్వము గౌరవాన్ని ఇస్తుంది మరియు సర్వుల ద్వారా శ్రేష్ఠమైన గౌరవము లభించడం వలన మాననీయులుగా అవుతారు.

## స్లోగన్:- ఎవరైతే సర్వులకు గౌరవాన్ని ఇస్తారో, వారి రికార్డు స్వతహాగా బాగైపోతుంది.

14-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీ సౌభాగ్యాన్ని తయారుచేసుకోవాలంటే ఈశ్వరీయ సేవలో నిమగ్నమవ్వండి, మాతలకు-కన్యలకు తండ్రిపై బలిహారమవ్వాలి అన్న ఉత్సాహము కలగాలి, శివశక్తులు తండ్రి పేరును ప్రఖ్యాతము చేయగలరు"**

**ప్రశ్న:-** కన్యలందరికీ తండ్రి ఏ శుభమైన సలహాను ఇస్తారు?

**జవాబు:-** ఓ కన్యలూ - మీరు ఇప్పుడు అద్భుతము చేసి చూపించండి. మీరు మమ్మా సమానముగా అవ్వాలి. ఇప్పుడు మీరు లోక-మర్యాదలను వదలండి. నష్టోమోహులుగా అవ్వండి. ఒకవేళ అధర్ కన్యగా అయినట్లయితే మచ్చ పడిపోతుంది. మీరు రంగు-రంగుల మాయ నుండి సురక్షితంగా ఉండాలి. మీరు ఈశ్వరీయ సేవను చేసినట్లయితే వేలాదిమంది వచ్చి మీ చరణాలపై పడతారు.

**పాట:- మాతా ఓ మాతా, నీవు అందరి భాగ్యవిధాతవు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఈ ప్రపంచంలో మీ బాహ్య షోను చేయకూడదు. సంపూర్ణంగా పాసయ్యేందుకు గుప్త పురుషార్థం చేస్తూ ఉండాలి.
2. ఈ రంగు-రంగుల ప్రపంచంలో చిక్కుకోకూడదు. నష్టోమోహులుగా అయి తండ్రి పేరును ప్రఖ్యాతం చేసే సేవను చేయాలి. అందరి సౌభాగ్యాన్ని మేల్కొల్పాలి.

**వరదానము:- హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ద్వారా మూడు కాలాలను మంచిగా చేసుకునే ఇచ్ఛా ముక్త భవ**

ఏ పిల్లల హృదయములోనైతే ఒక్క హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ఉంటుందో, వారు సదా వాహ్-వాహ్ అనే పాటను పాడుతూ ఉంటారు. వారి మనస్సు నుండి స్వప్నములో కూడా 'అయ్యో' అన్న పదము వెలువడదు ఎందుకంటే ఏదైతే జరిగిందో అది కూడా వాహ్, ఏదైతే జరుగుతూ ఉందో అది కూడా వాహ్ మరియు ఏదైతే జరుగనున్నదో అది కూడా వాహ్. మూడు కాలాలు వాహ్-వాహ్ అయినవి అనగా అత్యంత మంచివి. ఎక్కడైతే అంతా మంచిగా ఉంటుందో, అక్కడ ఎటువంటి ఇచ్ఛా (కోరిక) ఉత్పన్నమవ్వలేదు ఎందుకంటే ఎప్పుడైతే అన్ని ప్రాప్తులూ ఉంటాయో, అప్పుడే అంతా మంచిగా ఉంది అని అంటారు. ప్రాప్తి సంపన్నులుగా అవ్వడమే ఇచ్ఛా ముక్తులుగా అవ్వడము.

**స్లోగన్:- సంస్కారాలను ఎంత శీతలముగా చేసుకోండంటే, ఇక ఆవేశము లేక అధికార దర్పము యొక్క సంస్కారాలు అసలు ఇమర్జ్ అవ్వకూడదు.**

15-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఇది తయారై-తయారుచేయబడిన అనాది డ్రామా, ఈ డ్రామాలో ప్రతి పాత్రధారి పాత్ర నిశ్చితమై ఉంది, మోక్షము ఎవ్వరికీ లభించదు"

**ప్రశ్న:-** శివబాబా అశరీరి, వారు శరీరములోకి ఎందుకు వస్తారు? వారు ఏ పని చేస్తారు మరియు ఏ పని చేయరు?

**జవాబు:-** బాబా అంటారు - పిల్లలూ, నేను ఈ శరీరములోకి కేవలం మీకు మురళిని వినిపించేందుకు వస్తాను. నేను మురళిని వినిపించే పనినే చేస్తాను. నేను తినడానికి, తాగడానికి రాను. నేను మీకు కొత్త రాజధానిని ఇవ్వడానికి వచ్చాను. ఇకపోతే రుచి అయితే ఇతని ఆత్మ తీసుకుంటుంది.

**పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రా...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. జ్ఞానము యొక్క మంచి ధారణ కొరకు పవిత్రతా వ్రతాన్ని ధారణ చేయాలి. ఇది అంత్యకాలము, అందుకే ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ గుర్తుకురానట్లుగా అభ్యాసము చేయాలి.
2. దధీచీ ఋషి వలె సేవ చేస్తూ వికారాలపై విజయం పొంది జగత్‌జీతులుగా అవ్వాలి.

## వరదానము:- సమయము యొక్క వేగము అనుసారంగా సర్వ ప్రాప్తులతో సంపన్నముగా ఉంటూ మాయాజీతులుగా అయ్యే తీవ్ర పురుషార్థీ భవ

బాప్‌దాదా ఏ ప్రాప్తులనైతే కలిగించారో, ఆ సర్వ ప్రాప్తులను స్వయములో జమ చేసుకుని నిండుగా ఉండండి, ఎటువంటి లోపమూ ఉండకూడదు. ఎక్కడైతే నిండుతనములో లోపము ఉంటుందో, అక్కడ మాయ కదిలిస్తుంది. మాయాజీతులుగా అయ్యేందుకు సహజ సాధనము - సదా ప్రాప్తులతో నిండుగా ఉండడము. ఏ ఒక్క ప్రాప్తి నుండి కూడా వంచితులుగా ఉండకండి, సర్వ ప్రాప్తులు ఉండాలి. సమయము యొక్క వేగము అనుసారంగా ఏ సమయంలోనైనా ఏమైనా జరగవచ్చు, అందుకే తీవ్ర పురుషార్థులుగా అయి ఇప్పటి నుండే నిండుగా అవ్వండి. ఇప్పుడు లేకుంటే మరెప్పుడూ లేదు.

## స్లోగన్:- సత్యత మరియు నిర్భయతా శక్తి తోడుగా ఉన్నట్లయితే ఎటువంటి కారణము కదిలించలేదు.

16-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - అవినాశీ సర్జన్ నుండి ఏమీ దాచిపెట్టకూడదు, ఏదైనా ఆజ్ఞ ఉల్లంఘన జరిగినట్లయితే క్షమాపణ తీసుకోవాలి, లేదంటే భారము పెరిగిపోతూ ఉంటుంది, నిందకులుగా అవుతారు"**

**ప్రశ్న:-** సత్యమైన సంపాదనకు ఆధారమేమిటి? ఉన్నతిలో విఘ్నాలు ఎందుకు కలుగుతాయి?

**జవాబు:-** సత్యమైన సంపాదనకు ఆధారము చదువు. ఒకవేళ చదువు సరిగ్గా లేకపోతే సత్యమైన సంపాదనను చేసుకోలేరు. ఎప్పుడైతే సాంగత్యము సరిగ్గా ఉండదో, అప్పుడే ఉన్నతిలో విఘ్నాలు కలుగుతాయి. మంచి సాంగత్యము తీరానికి చేరుస్తుంది, చెడు సాంగత్యము ముంచేస్తుంది అని కూడా అంటారు. సాంగత్యము చెడుగా ఉంటే చదువుకోరు, ఫెయిల్ అయిపోతారు. పరస్పర సాంగత్యమే పాతాళములోకి చేరుస్తుంది, అందుకే సాంగత్య దోషము నుండి పిల్లలైన మీరు ఎంతో సంభాళించుకోవాలి.

**పాట:- నీవు ప్రేమ సాగరుడవు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సాంగత్య దోషము నుండి సదా రక్షించబడి ఉండాలి. సత్యమైన చదువును చదువుకొని సత్యమైన సంపాదన యొక్క స్టాక్‌ను జమ చేసుకోవాలి.
2. అడుగడుగులోనూ బాబా శ్రీమతముపై నడుస్తాము – మీతో మీరు ఈ ప్రతిజ్ఞను చేసుకోవాలి.

**వరదానము:- ఫిర్యాదుల ఫైళ్ళు అన్నింటినీ సమాప్తం చేసి ఫైన్‌గా అయ్యే కర్మయోగీ భవ**

ఏ విధంగా ఆత్మ మరియు శరీరము కంబైండ్‌గా ఉన్నప్పుడే జీవితము ఉంటుందో, అలా కర్మ మరియు యోగము కంబైండ్‌గా ఉండాలి. 2–3 గంటలు యోగాన్ని జోడించే యోగిగా కాదు, యోగీ జీవితం కలవారిగా అవ్వాలి. అటువంటివారి యోగము స్వతహాగా మరియు సహజముగా ఉంటుంది. అసలు కష్టపడేందుకు వారి యోగము తెగిపోనే తెగిపోదు. వారికి ఎటువంటి ఫిర్యాదు చేయవలసిన అవసరం ఉండదు. స్మృతిలో ఉండడం ద్వారా అన్ని కార్యాలు స్వతహాగా సఫలమైపోతాయి. ఫైన్‌గా అయ్యేవారి అన్ని ఫైళ్ళు సమాప్తమైపోతాయి ఎందుకంటే యోగీ జీవితము సర్వ ప్రాప్తుల జీవితము.

**స్లోగన్:- అన్నివేళలా చేయించేవారైన తండ్రి గుర్తున్నట్లయితే నిరంతర యోగిగా అయిపోతారు.**

17-12-23 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్ - 06-03-97 మధువనం

## "శివజయంతి యొక్క కానుక - శ్రమను వదిలి ప్రేమ అనే ఊయలలో ఊగండి"

- ఈ రోజు స్వయం శివపిత నలువైపుల నుండి వచ్చిన తమ పిల్లలతో తమ జయంతిని జరుపుకోవడానికి వచ్చారు. బాబాకు పిల్లల శ్రమ మంచిగా అనిపించదు. పిల్లలు పుట్టినరోజు కానుకనైతే తప్పకుండా ఇస్తారు కదా, మరి ఈ రోజు పిల్లలందరూ దీనినే ఎందుకు కానుక రూపములో ఇవ్వకూడదు.
- ఒకవేళ పిల్లలెవరైనా కాస్త కింద-మీద అయినా, అచల స్థితి నుండి అలజడిలోకి వచ్చినా, అందుకు కారణము కేవలము 3 ముఖ్యమైన విషయాలు, ఆ మూడు విషయాలే రకరకాల సమస్యలుగా, పరిస్థితులుగా అయ్యి వస్తాయి. అశుభము లేక వ్యర్థము ఆలోచించటము, అశుభము లేక వ్యర్థము మాట్లాడటము మరియు అశుభము లేక వ్యర్థము చెయ్యటము. వీటిలో చాలా సమయము వృధా అవుతుంది.
- బాప్‌దాదా ఈ రోజు ఈ మూడు విషయాలను - ఆలోచించటము, మాట్లాడటము మరియు చెయ్యటము, ఈ కానుకను అందరి నుండి తీసుకోవాలని అనుకుంటున్నారు.
- ఇప్పుడు అతీంద్రియ సుఖమనే ఊయలలో ఊగండి, సంతోషమనే ఊయలలో ఊగండి, శక్తుల అనుభూతుల ఊయలలో ఊగండి. ఊయల నుండి దిగిపోకండి. సంకల్పములో కూడా దేహ భానము రాకూడదు.

### వరదానము:- బ్రాహ్మణ జీవితములో సదా శ్రమ నుండి ముక్తులుగా ఉండే సర్వ ప్రాప్తి సంపన్న భవ

ఈ బ్రాహ్మణ జీవితములో దాత, విధాత మరియు వరదాత - ఈ మూడు సంబంధాలతో ఎంత సంపన్నంగా అవుతారంటే ఇక ఎటువంటి శ్రమ లేకుండా ఆత్మిక ఆనందములో ఉండగలరు. తండ్రిని దాత రూపములో స్మృతి చేసినట్లయితే ఆత్మిక అధికారీతనము యొక్క నషా ఉంటుంది. శిక్షకుని రూపములో స్మృతి చేసినట్లయితే, నేను ఈశ్వరీయ విద్యార్థిని అన్న భాగ్యపు నషా ఉంటుంది మరియు సద్గురువు ప్రతి అడుగులోనూ వరదానాలతో నడిపిస్తున్నారు, ప్రతి కర్మ కోసము ఇచ్చే శ్రేష్ఠ మతము వరదాత ఇచ్చే వరదానము. ఈ విధంగా సర్వ ప్రాప్తులతో సంపన్నంగా ఉన్నట్లయితే శ్రమ నుండి ముక్తులైపోతారు.

### స్లోగన్:- బుద్ధి యొక్క తేలికదనము లేక సూక్ష్మతయే అన్నింటికన్నా సుందరమైన వ్యక్తిత్వము.